సూర్య
www.suryaa.com
30 Sep 2026 - Page 12

రాష్ట్రీయ పోషణ్ మాపై అవగాహన కార్యక్రమం

– మిట్స్ వర్శిటీ కమ్యూనిటీ రేడియో 90.8 నేతృత్వం

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మా-2026లో భాగంగా ప్రజలకు పోషకాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని కురబలకోటలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు.ప్రభుత్వ పోషణ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతోపాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నేను సైతం సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది శంకరమ్మ మాట్లాడుతూ,చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని,వయస్సుకు అనుగుణంగా అవసరమైన పోషక పదార్థాలను అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సమతుల్య పోషకాహారం,ప్రోటీన్ సప్లిమెంట్స్, పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషక పదార్థాలపై అవగాహన కల్పించారు.రోజువారీ ఆహారంలో పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు,పండ్లు,పాలు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తగిన మోతాదులో తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. ఈ



కార్యక్రమంలో మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ప్రోగ్రాం మేనేజర్ మచ్చా నరసింహాచార్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పోషణ కార్యక్రమాల సందేశాలను గ్రామీణ ప్రజలకు సులభంగా చేరవేయడంలో కమ్యూనిటీ రేడియో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ప్రోగ్రాం మేనేజర్ మచ్చా నరసింహాచార్యులు,రేడియో జాకీ,పావని కంచర్ల మరియు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర ఆహార అలవాట్లను ప్రోత్సహించాలి

- మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ఆధ్వర్యంలో పోషణ్ మా అవగాహన



మదనపల్లె/ కురబలకోట, సెప్టెంబర్ 29 (నేటి మనదేశం ప్రతినిధి): మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ఆధ్వర్యంలో రాష్ట్రీయ పోషణ్ మా-2026లో భాగంగా కురబలకోటలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మిట్స్ "నేను సైతం" సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పోషణ కార్యక్రమాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించే ఉద్దేశంతో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది శంకరమ్మ మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమని అన్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషక పదార్థాలు అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని తెలిపారు. పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు తదితర పోషక విలువలున్న ఆహారాన్ని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. మిట్స్ కమ్యూనిటీ రేడియో 90.8 ప్రోగ్రాం మేనేజర్ మచ్చా నరసింహాచార్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ పోషణ కార్యక్రమాల సందేశాలను సులభంగా చేరవేయడంలో కమ్యూనిటీ రేడియో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రేడియో జాకీ పావని కంచర్ల, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.